# 'ఎటర్నల్ ట్రయాంగిల్'పై ఎవ రెలా రాస్తారో?!



అప్సరసల సోయగం అప్పుగా అడిగివుచ్చుకున్నారే నీ కోసం. ఎంతమంది వలిచినా తరిగేదటే నీ సొంపు! ఎంతగా వ్రాసినా కరిగే నటే నీ మోము! అల్లంత దూరాన కలువల రేడు కలగన్న తీరు కదటే నీ హొయలు!

కలవారి బిడ్డడి కళ్లల్లో పడ్డావటే మా యమ్మ. అదే సుముహూర్తంలో పాలేరు పుల్లడి ఒక్కగా నొక్క వరాల బిడ్డ మనస్సులో తీగెలా మెరిశావటే ఒప్పులకుప్ప! అమ్మక చెల్ల! నీ

అంద మొక్కటే అవసరమని ఎవడేనా అంటే తెలిసిన వా రెవరూ ఒప్పుకోనవసరం లేదు. అల్లా ఆ రహస్యం తెలీకుండా వయస్సు దోషం వల్ల ప్రేమించే వాళ్లని పెద్దవాళ్లు "కుర్ర కుంకలూ" అని పిలుస్తారు. కుర్రకుంకలు పెద్దయిం తర్వాత అల్లా చెయ్యకపోవచ్చును. కుర్ర వయస్సులో అలానే చేసీ ఉండవచ్చును.

లిల్లీని పేదవాడైన రాముడు ప్రేమించాడూ అంటే ఉన్న




పాదాలపై అందరూ మోకరిల్లరా? పువ్వు తల్లి పొట్టలో తేనె కోసం ఎన్ని తుమ్మెదలైనా గుండెలు గుంజుకున్నా రన్న ఎవరికీ కళ్లు మిరుమిట్లు?!

వలపు సాగింది కాని కల్యాణ ఘడియలో కార్యానికి ఆటంకం తగిలింది. ఉన్నవారి బిడ్డ 'నాదీ పూతరేకు' అన్నాడు. పుల్లడి కొడుకు ఈ చల్లని చందమామ నా ముత్తాతల ముల్లె పొమ్మన్నాడు.

వారబ్బాయి కృష్ణుడు కామించాడూ అని చెప్పుకోవలసి ఉంటుంది. పేదవాడి కామం పెదవికి చే టయినట్లు, ఉన్న వారబ్బాయి ఉన్న వా రమ్మాయిల్ని వదిలి వాచ్‌మన్ కూతురు లిల్లీని ప్రేమించాడూ అని చెప్పటం సినిమా వాళ్లకు కుదురుతుందేమో కాని బుద్ధున్న వాళ్లకు కుదరదు. బుద్ధుండీ అలా రాశాడంటే భవిష్యత్తులో సినిమాల్లో చేరవచ్చును కాని కృష్ణుడు మాత్రం లిల్లీని చేరుకోడు!

**మల్లాది రామకృష్ణశాస్త్రి:**

అవునా, ఆ పిల్లగారు కొండ. కను లుంటే చాలు చూచే వారికి అన్నులమిన్న. ఆ నా తల్లి ఎన్ని వరాలు నోచి కన్నదే నిన్ను ఒకా నొక క్షణం దేవతలు కూడబలుక్కుని

**లత:**

లిల్లీ పిల్లకు పోయే కాలం కాకపోతే ప్రేమించింది సరే. పెళ్లెందుకట? ఇద్దర్నీ ప్రేమించినంతగా ఇద్దర్నీ కామించలేదా? ధ్రుపదరాజు కూతురులా సర్దుబాటు చేసుకోగల గుండెల్లేని దానికి ప్రేమెందుకు? ఎవరు చేసుకోవాలన్న సమస్య వస్తే ఇద్దరూ యుద్ధం చేయవచ్చునా... లేదా ఎత్తయిన బండ నెక్కి ఎవ రెక్కువ దూకుతారో తేల్చుకోవచ్చునా... కత్తులో కటార్లో పుచ్చుకుని పోట్లాడి ఓడిన వాడు గెలిచిన వాడికి పిల్ల నప్పగించవచ్చునా.. లేదా ధైర్యం ఉంటే 'ఇది మా ఇద్దరి పెళ్లాం - చెరో పక్షం రోజులూ కాపురం చేస్తున్నా'మని తెగించి నలుగుర్లో చెప్పలేరూ? అలా చెప్పలేని చవటాయిలకు లిల్లీ పిల్ల ఎందుకు? మార్కెట్టుకు పోయి రెండు లిల్లీ పూలు కొనుక్కుని చెరొకటీ చెవిలో పెట్టుకుని ఊరేగరాదూ?

[ఒకమ్మాయిని ఇద్ద రబ్బాయిలు ప్రేమించారన్న ఇతివృత్తంపై ప్రసిద్ధ కథకుల్ని రాయమని బలవంతం చేస్తే కలాలు కదిలే తీరు....]

**రాచకొండ:**

లిల్లీ అనే ఆ అమ్మాయి లిల్లీ పువ్వు కన్న అందమైందీ అంటే అందరూ ఒప్పుకుంటారు. అందరూ ఒప్పుకుంటారు కాని అలాగని ప్రేమించెయ్యరు. ప్రేమించటానికి

**వాసో:**

ఆ అమ్మాయి పేరు లీలావతి. లిల్లీ అన్నది ఊళ్లో కుర్రవాళ్లు పెట్టిన అల్లరిపేరు. పేరేదైతేనేం వయస్సులో ఉన్న వా ళ్లందరి కళ్లలోనూ ఆ అమ్మాయి తిరిగి తిరిగి ఇద్దరి వద్ద ఆగిపోయింది.

ఒకడి పేరు రాముడు. రెండో వాడి పేరు కృష్ణుడు.

రాముడు పాలేరు వుల్లన్న కొడుకు. కృష్ణుడు ఊరు మోతుబరి వెంకట్రామయ్య రెండో భార్య పుత్రరత్నం. వెంకట్రామయ్య మొదటి భార్య చచ్చిపోయిందంటారు కాని అది నమ్మదగిన సత్యం కాదు. ఊరి ప్రెసిడెంట్ సుందరరావుతో లేచిపోయిం దన్నది అందరకూ తెలిసిందే. అందరకూ తెలిసినా తెలియనట్లే ప్రవర్తించటానికి వారి ఆస్తీ, అంతస్తులే కారణం. విషయాని కొద్దాం. ఇద్దరు యువకులూ ఒక్క అమ్మాయినే ప్రేమించా రన్నాం కదా. పెళ్లి కోసం గట్టివట్టు పట్టారు. లిల్లీ తండ్రికి పాలుపోలేదు.

ఇటు మొదటి కుర్రవాడు బుద్ధిమంతుడు, ప్రయోజకుడూ, సమర్థుడూ, బియే కూడా చదివాడు. రెండవ వాడూ కా సింత పోకులు నేర్చినవాడు. ఆస్తివరుడని అనుకున్నాం కదా. ఊళ్లో హోదా చూస్తే అతడితే పైచేయి! ఈ విషయంలో భక్తిప్రోలు పంచాయతీ ఎలాగా అన్న చిక్కొచ్చింది!

**విశ్వనాథ:**

**కథపేరు: 'లైల్లీయం'**

లిల్లీ యొక పువ్వము. దానికి సొగ సెక్కువ, సౌరభము తక్కువ. ఎవ్వడోగాని వికసించదు. మోమాట మనుకుందము. రెండు భ్రమరములు లిల్లీని కాంక్షించినవి. ప్రేమించె ననుట మోటుమాట. కొత్తగా చెప్పవలయు నన్న కోరుకున్నవి. ఈ కాలమున యవ్వనులు కాంక్షించి యదియే ప్రణయ మనుకొందురు. ఆ రెండింటికి యోజనముల వ్యత్యాస మున్నది. అది వారికే తెలియును. అసలే కామాతురులు. పైగా కళ్యాణ ఘడియలు. లిల్లీకి సమస్య వచ్చిపడినది.

గతంలో ఇట్టి సమస్యకు స్వయంవరమను బరిష్కారము జూపెడివారు. ఇప్పు డటువంటివి లేవు. ఒకరు పెండ్లాడిన మరియొకరు ఏడ్వవలసినదే. పురుషుడైన ఇద్దరినీ పెండ్లాడుటయో లేదేని ఒకరిని భార్యగా, వేరొకరిని యుంపుడుకత్తెగా స్వీకరించవచ్చును. స్త్రీకి అటువంటి 'లైసెన్సు'లు ధర్మశాస్త్ర మిచ్చి యుండలేదు. లేదని తెగించినా ఇదేమి వైపరీత్యమని లోకము ముక్కుపై వ్రేలిడును. ఆమెను హింసించును. ఇది ప్రపంచకపు వైనము. కా దనుట న్యాయమా.... తెలియదు. లోకము దాని తీరున ఇది పయనించును. ప్రశ్నించుట నిర్నిమిత్తము.

**చలం:**

లిల్లీని రాముడు ప్రేమించాడట.

కృష్ణుడు బఠాణీలు తింటూ పక్కనే కూర్చున్నాడట.

ఈ విషయంపై కథ రాయమని సంపాదకుల నుండి సతాయింపొకటి. సంపాదకులు ఎవర్నీ ప్రేమించరు. పత్రికల్ని తప్ప.

లిల్లీకి చెరో వైపునా ఇద్దరు కుర్రాళ్లూ పడుకుని ఆనందిస్తున్నారు అని రాస్తే ముక్కు మీద వేలేస్తారు కావును. సారిస్ అడిగితే ఇప్పటి కుర్రాళ్లు ప్రేమించనూ లేరు. కామించనూ లేరు. వాళ్లకు తల్లితండ్రుల సాయం కావాలి కదా అంది. నాకు నవ్వొచ్చింది. శోభనం గదిలో ఒకరి సాయం ఏమిటా అని.

ఈ కథ రాయకపోతే ఊరుకోరు గావును. పోనీ ఇలా రాస్తే.

లిల్లీ ఇద్దర్ని కాక ముగ్గుర్ని ప్రేమించింది. మూడో వాడి పేరు వెంకటాచలం. అతను ఛివిపిస్తే చాలు కావటించుకుని ముద్దులు పెట్టుకుంటున్నాడు. వయసు మళ్లిన వారైనా అతనే మే లనిపించింది. ఎవరితోనూ చెప్పకుండా చేతి సంచీలో రెండు పాత చీరెలు పెట్టుకుని చలంతో లేచిపోయింది?!

**ఔత్సాహికుడు:**

లిల్లీ ఫోన్ చేసింది. 'రామ్! ఐ లవ్ యు రామ్' అంది. ఫోనెందుకో గురగురా మంది. 'హల్లో లిల్లీ? నువ్వు నా క్కావాలి. నీ కళ్లలో రెండు ఫ్లడ్ లైట్స్ వెలిగినట్లు నాకు ఫోన్లో కనిపిస్తున్నాయ్. మా ఫాదర్ నన్ను బీట్ చేస్తా నంటున్నాడు. లిల్లీ ఏం చేస్తాం' అని ఫోను పెట్టేశాడు.

హే భగవాన్! ఏమి టీ శిక్ష అనుకుంది. బయట కృష్ణుడు వెయిట్ చేస్తున్నాడు. వర్షం ఆరంభమైంది. వర్షంలో కృష్ణుడూ, లిల్లీ బట్టలు బాగా తడిసిపోయాయి. ఆడపిల్ల లిల్లీని ఆ డ్రస్సులో చూట్టం కృష్ణుడికి లోపల వేడిగా ఉంది. 'హాయ్ డియర్' అని అదుముకున్నాడు.

'అబ్బా - ఏమి టీ హాయి' అంది లిల్లీ.

'కృష్ణన్... మన మారేజికి మీ నాన్న ఏమంటున్నాడు' అ నడిగింది.

'ఈ స్వీట్ టైమ్లో పెళ్లి మా టెందుకు' అంటూ లోతుగా హత్తుకున్నాడు.

**చందు సుబ్బారావు**

## ఇతరులపై ఆధారపడిన వారు వ్యర్థులు

గాంధీగారు బార్డోలీ తాలూకాలో ఉండే రోజులలో ప్రతి దినం వేల మంది స్త్రీ, పురుషులు ఆయనను దర్శించుకోవటానికి వచ్చేవారు. ఒక రోజున ఒక ధనికురాలు గాంధీ గారి దగ్గరకు వచ్చింది. ఆమె చేతులలో గుడ్డతో కప్పబడిన ఒక పళ్లెం ఉంది. ఆ పళ్లెంలో రూపాయలు ఉన్నాయి. ఆమె ఆ పళ్లెం గాంధీగారి ముందుంచి భక్తి శ్రద్ధలతో నమస్కరించింది. గాంధీగారు ఒక క్షణం ఆమె వేపు తీవ్రంగా చూసి గంభీర స్వరంతో ఇలా అన్నారు. "ఇలా దిగబంరివై నా ముందుకు ఎందుకు వచ్చావు?"

ఈ ప్రశ్న విని అక్కడ ఉన్న వా రందరూ నిశ్శబ్దులైపోయారు. ఆమె చకితురాలై తన వంటి వైపు చూసుకుంది. చినిగిన, అతుకుల బొంత కాదు తను కట్టుకున్న చీర. ఖరీదైనదీ, కొత్తదీ కూడా. ఎవరికీ గాంధీగారి అంతరార్థం అర్థం కాలేదు. చివరకు గాంధీ గారు ఇలా అన్నారు - "నా ప్రశ్న మీకు అర్థం కాలేదు కదా? మీ బుద్ధి జడమైపోయింది. ఈ సోదరి ధరించిన వస్త్రాలన్ని విదేశీ వస్త్రాలు కదా? అనగా ఈనాడు మన స్త్రీల మాన మర్యాదలను కాపాడేవి విదేశీ వస్త్రాలే కదా? ఒకవేళ రేపు విదేశాల నుండి వస్త్రాలు దిగుమతి కాకపోతే మన స్త్రీల మాన మర్యాదలు కాపాడటం ఎలా? ఇతరుల మీద ఆధారపడి ఉండే వారు దిగంబరుల క్రింద జమయే. మన మాన



మర్యాదలు మన చేతుల్లోనే ఉండాలి. మన చేతితో వడికిన నూలుతో తయారైన ఖద్దరు వస్త్రాలే ధరించవలెను" అని అన్నారు.

## చేసిన ప్రతిజ్ఞ తప్పదు

ఒకసారి కస్తూరిబాయి జబ్బున పడింది. జల చికిత్స వల్ల ఆమెకి లాభం చేకూరలేదు. ఇతర చికిత్సలు కూడా చేశారు. ఏమీ లాభం కలుగలేదు. చివరకు గాంధీ గారు ఆమెకు ఉప్పు, పప్పు తినటం మానివేయమని సలహా ఇచ్చారు. కాని కస్తూరిబాయి దానికి ఒప్పుకోలేదు.

గాంధీగారు చాల నచ్చచెప్పారు. ప్రాచీన గ్రంథాల నుండి చదివి వినిపించారు. కాని ఏమీ లాభం లేకపోయింది. పైపెచ్చు ఆవిడ అన్నది - "ఉప్పు, పప్పు తినటం మానివేయమని మీకు ఎవరైనా సలహా ఇస్తే, మీరు మాత్రం మానతా రేమిటి?"

గాంధీగారు వెంటనే ఇలా అన్నారు - "నన్ను నీవు సరిగా అర్థం చేసుకోలేదు. నా కేదన్నా రోగం వచ్చి వైద్యుడు ఫలానా వస్తువు తినటం మానివెయ్యమంటే, వెంటనే మానివేస్తాను. అట్లా అయితే నిన్ను గురించి నేను ఒక సంవత్సరం పాటు ఉప్పు, పప్పు రెంటినీ వదిలివేస్తున్నాను. ఇహ నీ ఇష్టం."

ఇది విని కస్తూరిబా చాలా బాధపడింది. "మీ స్వభావం తెలిసి ఉండి కూడా అనరాని మాట అన్నాను. ఇహ నేను ఉప్పు, పప్పు తినను లెండి. మీరు ప్రతిజ్ఞ వదిలెయ్యండి."

"నీవు ఉప్పు, పప్పు తినటం మానివేస్తావు. చాలా మంచిది. దానివలన నీకు తప్పక లాభం చేకూరుతుంది. కాని నేను చేసిన ప్రతిజ్ఞను భంగం చెయ్యను. ఏదో ఒక కారణంగా సంయమనం కలిగి ఉండగలిగితే మంచిది. నాకు లాభం కలుగుతుంది. కనుక నన్ను గురించి బాధపడకు."

గాంధీ గారు అచంచల దీక్షతో తన ప్రతిజ్ఞ నిర్వర్తించారు.

సేకరణ : జక్కల భరత్ [గరిడేపల్లి]